ప్రజాశక్తి

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

వాలంటీర్లను అభినందిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, టి.జమలపూర్ణమ్మ తదితరులు

ప్రజా సంక్షేమ వారధులు

- వాలంటీర్ల అభినందన సభలో కలెక్టర్ డిల్లీరావు
- ఎన్‌టిఆర్ జిల్లాలో 10,150 మందికి అభినందన పురస్కారాలు
- 9,982 మందికి సేవా మిత్ర, 133 మందికి సేవా రత్న, 35 మందికి సేవా వజ్ర

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న విప్లవాత్మక సంక్షేమ పథకాల ఫలాలను అవినీతి రహితంగా, పారదర్శకంగా గ్రామ, వార్డు వాలంటీర్ల సైన్యం లబ్ధిదారులకు అందిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ వాలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. వరుసగా నాలుగో ఏడాది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ (మిగతా 6లో)

ఎన్‌టిటిపిఎస్ పాత గేటు వద్ద విద్యార్థుల మానవహారం

వార్త 4లో

కాలుష్యాన్ని తరిమేద్దాం...ఆరోగ్యాన్ని కాపాడుకుందాం...

ఇబ్రహీంపట్నంలో బూడిద కాలుష్యంపై ఉద్యమ సమర శంఖారావం

నేడు బంద్, సమ్మెకు సన్నద్ధం

- ★ పట్టణాలు, మండలాలు, పారిశ్రామిక కేంద్రాల్లో ర్యాలీలకు సన్నాహాలు పూర్తి
- ★ జిల్లాల్లో సమన్వయ సమావేశాలు
- ★ గ్రామీణ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధులు

కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం కార్మిక, రైతు సంఘాలు చేపట్టిన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో సన్నాహాలు పూర్తయ్యాయి. ఇప్పటికే పలు మండలాల్లో సమన్వయ సమావేశాలు నిర్వహించాయి. సమ్మెలో భాగంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, పారిశ్రామిక కేంద్రాలలో ప్రదర్శనలు, నిరసన ర్యాలీలు, సభలు నిర్వహించనున్నారు. ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, సిఐటియు, హెచ్‌ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, టిఎన్‌టియుసి, ఎఐయుటియుసి, సిసిజిఇడబ్ల్యు, ఏఐసిసిటియు, బ్యాంకులు, బీమా సంస్థలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాలు సమ్మె, బంద్‌లో పాల్గొననున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్‌లో కార్మికుల సమస్యలపై నిరసనలు తెలపనున్నారు. డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు, మరిణించిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించక పోవడం వంటి సమస్యలు ఉన్నాయి. కొండపల్లి హెచ్‌పిసిఎల్ ఫిల్లింగ్ సంస్థలో పని చేసే కాంట్రాక్ట్ వర్కర్లకు సుమారు మాసాలుగా పిఎఫ్, ఇఎస్ఐ మొత్తాలను చెల్లించ లేదు. ఐఒసి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో మృతి చెందిన కార్మికుని నష్ట పరిహారంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇంత వరకు ఇవ్వలేదు. విజయవాడ టెర్మినల్ హెచ్‌పిసిఎల్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ గుండెపోటుతో మరణించిన మరో కార్మికునికి నష్ట పరిహారం ఇంతవరకు చెల్లించ లేదు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కాంట్రాక్టర్ ముఖం చాటేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ పరిమితిని దాటారని ఆ సౌకర్యం వర్తింప చేయడం లేదు. ఇఎస్ఐ, పిఎఫ్ పరిమితిని ఎత్తివేయాలని నిరసనలు (మిగతా 6లో)

నేడు విజయవాడలో ప్రదర్శన, సభ

కార్మిక సంఘాలు, రైతు సంఘాల గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో భాగంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పాత బస్టాండ్ నుండి లెనిన్ సెంటరు వరకు ప్రదర్శన జరుగుతుంది. అనంతరం లెనిన్ సెంటరులో బహిరంగ సభ జరుగుతుంది.

సంపూర్ణ మద్దతు : సిపిఎం

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : మోడీ ప్రభుత్వ కార్మిక – కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం జరిగే దేశవ్యాప్త పారిశ్రామిక సమ్మెకు, గ్రామీణ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు సిపిఎం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కలెక్టర్లు వై.నరసింహారావు, డివి.కృష్ణ తెలిపారు. పదేళ్ల క్రితం దేశంలోని ప్రజలందరికీ మంచి రోజులు తెస్తామని హామీ ఇచ్చి అధికారంలో కొచ్చిన బిజెపి, మోడీ ప్రభుత్వం వారిని కడగండ్లపాలు చేసిందని పేర్కొన్నారు. పెద్దనోట్లు రద్దు చేసి, పన్నులు పెంచి ప్రజలపై భారాలు వేసిందని తెలిపారు. అందువల్లే ఆకలి సూచీలో దేశం 111 స్థానానికి దిగజారిందని, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్రం మూడు నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వ విధానాల కారణంగా గత పదేళ్లలో దేశంలో లక్ష మంది రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కార్మిక (మిగతా 6లో)

మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

★ ధర్నాలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ★ సమ్మె హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను జిఒ రూపంలో ఇంకా విడుదల చేయకపోవడం శోచనీయమని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు అన్నారు. యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద మున్సిపల్ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 17 రోజులపాటు జరిగిన మున్సిపల్ (మిగతా 6లో)

రాజ్యసభ ఎన్నికల తర్వాతే టిడిపి గూటికి ?

- రక్షణ నిధి, వసంత, సారథిని పక్కన పెట్టిన సిఎం
- తీవ్ర అసంతృప్తిలో వైసిపి నేతలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

రాజ్యసభ ఎన్నికల అనంతరం ఎన్టీఆర్, కృష్ణాజిల్లాలోని వైసిపి అసంతృప్తి ఎంఎల్ఎలు, నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరేందుకు ముహూర్తం సిద్ధం చేసుకుంటున్నట్లు ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. పెద్ద సంఖ్యలోనే తెలుగుదేశంలోకి చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు చర్చించుకుంటున్నారు. అందుకు సంబంధించిన అంతర్గత, రహస్య సమావేశాలు నిర్వహించకుంటున్నట్లు సమాచారం. మైలవరం, తిరువూరు, పెనమలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు వసంత కృష్ణప్రసాద్, కొక్కిలిగడ్డ రక్షణ నిధి, కె.పార్థసారధికి 2024 ఎన్నికల్లో సీటు దక్కక పోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఎస్.తిరుపతిరావును మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా సిఎం వైఎస్ గజన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే టిడిపిలో నుండి వైసిపి చేరిన మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్‌ను తిరువూరు అసెంబ్లీ నియోజక వర్గ సమన్వయకర్తగా అంతకుముందే ప్రకటించారు. కృష్ణాజిల్లాకు సంబంధించి పెనమలూరు ఎంఎల్ఎ కొలుసు పార్థసారథిని కాదని...మంత్రి జోగి రమేష్‌ను ప్రత్యేకంగా పెడన నుండి మార్పుచేసి ఇక్కడికి తీసుకొచ్చారు. మైలవరం విషయంలో వసంత కృష్ణ ప్రసాద్‌కు వ్యతిరేకంగా మంత్రి జోగి రమేష్, తిరువూరు విషయంలో రక్షణ నిధికి సీట్లు రాకుండా ఎంపి కేశినేని నాని వైసిపి అధిష్టానం వద్ద చక్రం తిప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై వసంత కృష్ణప్రసాద్, రక్షణ నిధి, కెపి.సారథి బహిరంగంగానే తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. వారు పార్టీ మారాలనే నిర్ణయానికి వచ్చారని, తెలుగుదేశం పార్టీలో చేరేందుకు మార్గం సరళం చేసుకున్నట్లు వారి సన్నిహితులు చర్చించుకుంటున్నారు. అయితే రాజ్యసభ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత టిడిపిలో చేరాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అంతకు ముందే పార్టీ మారాలనే నిర్ణయాన్ని ప్రకటిస్తే అనర్హత వేటు వేయడంతోపాటు ప్రభుత్వం ఇబ్బందులు సృష్టించే అవకాశాలు ఉంటాయని వెనకడుగు వేసినట్లు తెలిసింది. సమస్యలు కొని తెచ్చుకోవడం ఎందుకనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో (మిగతా 6లో)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ఉద్యోగ అవకాశాలు

విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పని చేసేందుకు కింది ప్రాంతాలకు విలేకరులు కావలెను.

విద్యార్హత: ఇంటర్, ఆ పైన..

విలేకరులు కావాల్సిన కేంద్రాలు:

ఎన్‌టిఆర్ జిల్లా
- విజయవాడ నగరంలో నాలుగు ఖాళీలు
- విజయవాడ రూరల్
- జి.కొండూరు

కృష్ణాజిల్లా
- పెనమలూరు
- పామర్రు
- నాగాయలంక
- గూడూరు
- కృత్తివెన్ను
- నందివాడ

ప్రాథమిక అర్హతలు :
- తెలుగులో స్పష్టంగా రాయగల నైపుణ్యం
- జిల్లా, రాష్ట్ర రాజకీయాలపై ప్రాథమిక అవగాహన
- కంప్యూటర్ తెలుగు టైపింగ్
- ఏదైనా తెలుగు పత్రికలో ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత..

ఆసక్తి గల వారు తమ బయోడేటాను కింది నెంబర్లకు వాట్సాప్‌గానీ, vjadesk@gmail.com మెయిల్‌కుగానీ పంపగలరు

:: హాజరుకావాల్సిన చిరునామా ::
ప్రజాశక్తి కార్యాలయం
అరవింద హైస్కూల్ వద్ద, తాడేపల్లి

సంప్రదించాల్సిన నెంబర్లు
9490099206, 9490099530, 9490099218

కొనసాగుతున్న ఉద్యోగుల నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

విజయవాడలో...

ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిల మొత్తంలో ఉద్యోగులకు, ప్రభుత్వానికి అపోహలు తలెత్తకుండా వివిధ రూపాల్లో తమకు రావలసిన బకాయిల మొత్తాన్ని ప్రభుత్వమే బహిరంగ నివేదిక ద్వారా ప్రకటించాలని, డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యోగుల సత్తా చూపటానికి సిద్ధంగా వున్నారని ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ ప్రకటించిన నిరసన కార్యక్రమాలలో భాగంగా గురువారం నగరంలోని పంచాయితీ రాజ్ శాఖ కార్యాలయ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ తాము ప్రభుత్వం నుంచి కొత్తగా ఏమి కోరడం లేదన్నారు. తమ జీతాల నుంచి వివిధ రూపాల్లో మినహాయించి ప్రభుత్వంపై నమ్మకంతో తాము దాచుకున్న సొమ్ములను మాత్రమే ఇవ్వమని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యలను తెగేదాకా లాగకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించడం మంచిదన్నారు. ప్రభుత్వం తమ బకాయిల విషయంలో బహిరంగ నివేదిక ద్వారా తెలియపరిస్తే ప్రజల్లో ఉన్న అపోహలు కూడా తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రామకృష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి జి.నారాయణరావు, ఐటిఐ మరియు డిఎల్‌టి ఉద్యోగుల సంఘం ప్రతినిధి కృష్ణకిషోర్, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎండి ఇక్బాల్, రాష్ట్ర జేఏసీ కార్యనిర్వహక కార్యదర్శి కె. జగదీష్, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఎ. సాంబశివరావు, నీటిపారుదల, జలవనరుల శాఖ జేఏసీ ప్రతినిధి వై.లంకేశ్వరరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఒ. సాయిరాం, రాష్ట్ర రహదారులు మరియు భవనముల శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు మంగేశ్వరరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. రాజబాబు, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల సంఘం ప్రతినిధి కె. రవీంద్రబాబు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు కే రవికుమార్, కార్యదర్శి ఫణికుమార్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్లు మోతియా, విజయభాస్కర్‌లకు వినతిపత్రం అందజేశారు. **మైలవరం:** మైలవరం తాలూకా యూనిట్ తరపున తాలూకా యూనిట్ అధ్యక్షులు రఘుపతి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ టిఆర్ రాజేశ్వరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వసంతరావు, వసరం, ఖాదర్, శ్రీనివాసరావు, నరసింహారావు, గంగరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.


విస్సన్నపేటలో...

మైలవరంలో...

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పేద ప్రజలను ఆదుకునేందుకు యువత ముందుకు రావాలని సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. సమాజంలోని ప్రతిఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబంలోని ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. పాత రాజీవ్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి శ్రీనివాస శబరి వృద్ధాశ్రమాన్ని వెల్లంపల్లి గురువారం ప్రారంభించారు. వెల్లంపల్లి మాట్లాడుతూ మదర్ థెరిసా ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా వద్ధాశ్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వైసిపి నాయకులు మోదుగుల గణేష్ మాట్లాడుతూ సాయి కాంత్, దినేష్ వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి వృద్ధులకు అన్ని సౌకర్యాలు కల్పించడం ప్రశంసనీయమన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల అంబేద్కర్ కాలనీ లో ప్రభుత్వం నిధులతో చేపట్టిన సిసి రోడ్లు నిర్మాణ పనులను బీఎస్పీ ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ గురువారం పరిశీలించారు. స్థానిక అంబేద్కర్ కాలనీ లో జిల్లా పరిషత్ నిధులు 40 లక్షల రూపాయల వ్యయం తో సిసి రోడ్లు నిర్మాణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీ సమస్యలను మండల పరిషత్‌లో అధికారుల దృష్టికి తీసుకువచ్చానన్నారు. తన విజ్ఞప్తి మేరకు అభివృద్ధి పనులు కోసం జిల్లా పరిషత్ నుండి నిధులు కేటాయించటం అభినందనీయమన్నారు.

శ్రీ కోదండ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని కాసరబాద గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతా సమేత శ్రీ కోదండ రామచంద్రస్వామి, లక్ష్మణ స్వామి వారు, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ సొంత నిధులు రూ.50 వేలు అందజేశారు.

విద్యార్థులకు ఎంఎల్‌సి అభినందనలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌ని జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన చైతన్య కాలేజ్ ఏసి క్యాంపస్ విద్యార్థులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు వీసం శివలక్ష్మి (99.75), సిహెచ్ మనోజ్ఞ (98.49), ఎం దుర్గా సాయి కార్తీక్ (98.48), ఎన్.హర్షవర్ధన్ బాలు (98.01)లను ఎమ్మెల్సీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మనోజ్, సింధూర, కార్తీక్, శాంతి ప్రత్యూష పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ

తిరుపతమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం నుండి గురువారం ఉదయం 10 గంటలకు ఊరేగింపుగా వెళ్లి పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారు రంగుల మహోత్సవంకు జగ్గయ్యపేట వచ్చిన సందర్భంన అమ్మవారికి, స్వామివారి కి పసుపు కుంకుమ, పూలు, పళ్ళు, గాజులు, వడి బియ్యం, పాల పొంగళ్ళు, పట్టుచీర, చలివిడి, సారె మరియు శ్రీ గోపయ్య స్వామికి పట్టు వస్త్రములు సమర్పించిన్నారు. ఈ ఊరేగింపుకు ఆలయ ప్రెసిడెంట్ అప్పన మణికుమార్, సతీ మణి కమల, సెక్రెటరీ కొత్త రమేష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్, సతీమణి జాయింట్ సెక్రెటరీ కొంమల్ల సురేష్, సతీమణి లక్ష్మి, ట్రెజరర్ అప్పన వెంకట పిచ్చయ్య, సతీమణి స్వరూప రాణి, కమిటీ మెంబర్స్ చేడే శ్రీరంగం, దేవశెట్టి వెంకట నాగప్రసాద్ మరియు మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలంలో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవన నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం ఉన్నతమైన స్థాయిలో ఉండాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారనీ, అందుకే ప్రతి పైసా మహిళల ఖాతాలో జమ చేస్తున్నారని తెలిపారు. ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయ ఎదుగుదల సీఎం జగన్ వలనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ సర్నాల తిరుపతిరావు, జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ గరికపాటి శ్రీ దేవి, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, ఎంపిపి రామినేని దేవిప్రవణ్యవీరస్వామినాయుడు, జెడ్పిటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్, సర్పంచి మల్లాది రాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు నందిగామ మండల సమావేశం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపిపి ఆకుల హనుమంతరావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని నందిగామ ఎంపిడిఓ విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరై మండల సమస్యలపై చర్చించాలని కోరారు.

27 నుంచి సిలువగిరి తిరునాళ్ల

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ సిలువ గిరి కొండపై 27, 28, 29 తేదీలలో సిలువ గిరి తిరునాళ్లు జరగనున్నాయని సిలువ గిరి చర్చి పాస్టర్ ఎం. ఫిలోమెన్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ బిషప్ తెలగతోటి జోషప్రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి : ఎంఎల్‌ఎ

చెవిటికల్లులో పాల కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల: రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో 4.25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పాల శీతల కేంద్రం భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సహకార పాల డైరీలను అమూల్‌తో భాగస్వామ్యం చేయడం ద్వారా.. పాడి రైతుకు గిట్టుబాటు ధరతో ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు .తద్వారా పాడి రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారని చెప్పారు. టిడిపి హయాంలో నిలువునా మోసపోయిన పాడి రైతుకు వైసిపి ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. పాలు పోసే రైతులకు పాడి గేదెల కొనుగోలు కోసం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా చేయూతనిస్తూ.. గ్రామాల్లో పాడి పరిశ్రమకు గత వైభవాన్ని తీసుకొచ్చేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, ఎంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి వెలగలేటి మాధవి, నాయకులు వెలగలేటి బాబు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బలుసుపాడు అడ్డరోడ్డు వద్ద గురువారం ఆటోలో భారీ మొత్తంలో తెలంగాణ మద్యంను జగ్గయ్యపేట ఎస్ఐ-1 సూర్య భగవాన్ స్వాధీనం చేసుకున్నారు. బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గోపాలకృష్ణ (గోపీ), రెడ్లకుంటకు చెందిన పోలంపల్లి రామకృష్ణ తెలంగాణ నుంచి మద్యం తెచ్చి అమ్మకాలు చేస్తున్నాడు. రూ.62,220 విలువ గల 613 బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: శాంతినగర్‌లోని బొల్లా రామకృష్ణ ఫౌండేషన్ ఆఫీస్‌లో గురువారం షేర్ మహమ్మద్‌పేటకు చెందిన కాకర్ల వెంకటేశ్వర్లుతో పాటు వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలంలో మరో ఇద్దరికి మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి నరసింహారావు, రావూరి నాగేశ్వరరావు, అన్నెపాగ కిషోర్ బాబు, వెంకన్న, శివసాయి పాల్గొన్నారు.

వైసిపి పాలనలో దళితులకు రక్షణ లేదు : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ నియోజకవర్గ అధ్యక్షుడు మార్కాపుడి వరకుమార్ ఎస్‌సి నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ జగన్ సిఎం అయిన తరువాత రాష్ట్రంలో ఉన్న 27 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని తెలిపారు. వైసిపి పాలనలో దళితులకు రక్షణ కొరవడిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

మచిలీపట్నంలో...

మోపిదేవిలో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పెండింగ్లో ఉన్న డిఎ బకాయిలు చెల్లించాలని, 30 శాతం ఫిట్మెంట్తో 12వ పిఆర్సి ప్రకటించాలని, జిపిఎస్, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జెఎస్ ఇచ్చిన పిలుపు మేరకు కృష్ణాజిల్లా ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో కలక్టరేట్లో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఏ.ఉమ మహేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సాధించేంత వరకు ఉద్యోగుల శాంతీయుత ఆందోళనలు కొనసాగిస్తమన్నారు. ఉద్యోగులకు రావాల్సిన 28 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎపి ఎన్జీవోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకురి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలకు పిలిచిన ప్రతిసారి కేవలం మాటలే తప్ప ఒక్క సమస్యను కూడా సంపూర్ణంగా పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే మధ్యంతర భతి (ఐఆర్)30 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు ఏ వెంకటేశ్వరరావు, హేమా ప్రకాష్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు టి ఎస్ ఆర్, ఆంజనేయులు, పలువురు ఎన్జీవోస్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉద్యోగస్తుల జీపీఎఫ్ నిధులు వాడుకోవడంతో పాటు డీఏల బకాయిల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం ఉద్యోగులను నిర్లక్ష్యంచేస్తుందని ఏపీజేఏసీ ఉయ్యూరు తాలూక యూనిట్ అధ్యక్షుడు బి వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఉద్యోగవర్గాల డిమాండ్ల సాధన కు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్యకార్యాచరణ సమితి (ఏపీజేఏసీ) తలపెట్టి న ఉద్యమ శంఖారావంలో భాగంగా గురువారం ఉయ్యూరు తాలూక యూనిట్ ఆధ్వ ర్యంలో ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో గేటు ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నాయకులు, ఉద్యోగులు, కార్మికులు నిరసన తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి, డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఆందో ళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని జేఏసీ ఉయ్యూరు యూనిట్ అధ్యక్షుడు బి వెంకటేశ్వర రావు ఆందోళన వ్యక్తంచేశారు. ఏపీన్జీవోస్ అసోసియేషన్ ఉయ్యూరు యూనిట్ కార్యద ర్శి ఎం శ్రీనివాసరావు, సభ్యులు పోతురాజు, సీహెచ్ శ్రీదేవి, ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ ఉయ్యూరు డిపో కార్యదర్శి పి మురళీకష్ణ, జిల్లా ఆ ర్గనైజింగ్ సెక్రటరీ డి రాంబాబు, జిల్లా కమిటీ సభ్యుడు డి కోటేశ్వరరావు, డిపో కమిటీ వైస్ చైర్మన్ సీహెచ్ పిచ్చయ్య, జాయింట్ సెక్రటరీ సీహెచ్ వెంకటేశ్వరరావు, సభ్యులు కిషోర్, దావీదు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** ఉద్యోగ సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై ఏపీ జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు మోపిదేవి మండలం నందు గురువారం చల్లపల్లి ఎన్జీవో యూనిట్ మోపిదేవి తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో అద్యక్షులు తోట సుధాకర్, సెక్రటరీ మాద వెంద్రరావు, అసోసియేట్ ప్రసిడెంట్ పూసపాటి బ్రహ్మానందరావు, ఉపాధ్యక్షులు. బాబూరావు, రామ కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ వనజ పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

పుట్టగుంటను సన్మానిస్తున్న దృశ్యం

మల్టీసర్వీస్ సెంటర్ ఆధునీకరణ

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో ఉన్న లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ మల్టీ సర్వీస్ సెంటర్ ను 40 లక్షల రూపాయలతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచినట్లు లయన్స్ క్లబ్ నాయకులు ప్రకటించారు. అభివద్ధి పనులను పూర్తయిన అనంతరం తొలిసారిగా సీనియర్ లయన్స్ నాయకులు, లయన్స్ సభ్యులు కలసి గురువారం సర్వీస్ సెంటర్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఉన్న వసతులకు భిన్నంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా సెంట్రలైజ్డ్ ఏసి సౌకర్యంతో పాటు లయన్స్ సేవా కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా మల్టీ సర్వీస్ సెంటర్ ను ఆధునికరించారు. పూర్తిగా లయన్స్ నిధులు, దాతల సహకారంతో ఈ అభివద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు లయన్స్ సీనియర్ నాయకుడు వీరమాచినేని రామబ్రహ్మం తెలిపారు. అభివద్ధి కార్యక్రమాలకుగాను రెండు లక్షల రూపాయల విరాళాన్ని అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త, లయన్స్ సీనియర్ నాయకులు పుట్టగుంట సతీష్ కుమార్ను ఈ సందర్భంగా లయన్స్ జిల్లా ప్రతిని ధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఛారిటీ ట్రస్ట్ అధ్యక్షుడు నందిగం వెంకటేశ్వరరావు, కార్యదర్శి గూడపాటి రత్నశేఖర్, సీనియర్ లయన్స్ నాయకులు మేడికొండ బుచ్చిబాపయ్య, రీజినల్ కార్యదర్శి అక్కినేని శ్రీనివాస పణీంద్ర, క్లబ్ అధ్యక్షులు చలసాని వెంకటేశ్వరరావు, నండూరి సత్య వెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థినీవిద్యార్థులు

ప్రాంగణ ఎంపికల్లో 20 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సస్ కళాశాలలో మేడి అసిస్ట్ టిపిఎ బెంగళూరు వారు గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో బి .ఫార్మసీ ఆఖరి సంవత్సర చదువుతున్న 20 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ. లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ ఎంపికలు రెండు దఫాలుగా నిర్వహించారనీ మొదటి రౌండ్లో భాగంగా గ్రూప్ డిస్కషన్, రెండవ రౌండ్ టెక్నికల్ ఇంటర్వ్యూ జరిగిందని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వి ఎల్ వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ ప్రాంగణ నియామకాలకు 55 మంది విద్యార్థులు హాజరు కాగా 25 మంది విద్యార్థులు మొదటి రౌండ్లు అర్హత సాధించగా రెండవ రౌండు అనంతరం 20 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. ఎంపికైన విద్యార్థులు ఇన్సూరెన్స్ క్లైమ్ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్ అనే పోస్ట్ కి అర్హత సాధించారని తెలిపారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ప్రైవేట్ విద్యా సంస్థల అధినేత ఎర్ర బర్ల వీర శ్రీనివాసరావు 20వేల విలువచేసే పోర్టబుల్ మైక్ సెట్ ,ఆట వస్తు వులు బహుకరి ంచారు. గురువారం పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ సీఐ త్రినాథ్ చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం జి ఎన్ వి గోపాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ పెరగాలని, సోషల్ మీడియా వేదికలకు దూరంగా ఉండాలని సూచన చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న దాత శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు రావడం ఆనందంగా ఉందని, పాఠశాల అభి వద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలియజేశారు. అనంతరం సిఐ త్రినాథ్ దాత శ్రీనివాసరావును పాఠశాల విద్యా కుటు ంబం ఘనంగా సత్కరించింది. పీడీలు సనక శ్రీకాంత్ అమ్ము ల భాను ప్రకాష్ కోసూరి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సహాయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సహాయ ఫౌండేషన్ సేవలు నిరుపమానమని ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జీ సుధాకర్బాబు పేర్కొన్నారు. 8 సంవత్స రాలుగా అలు పెరగకుండా పేదల పక్షాన నిలబడటం సామాన్య విషయం కాదన్నారు. సర్వజన ఆసుపత్రికి అతి సమీపంలో నిర్వహించే ఈ సేవా క్యాంటీన్ సేవలు పేదలు, వద్దులు, వికలాంగులు, గర్భిణీఘఱ ఇలా అవసరమైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. సహాయ ఫౌండేషన్ లో మహిళల పాత్ర ఘనమైనదని, మహిళలు సహాయ సేవా క్యాంటీన్ లో అందిస్తున్న సేవలు ఎనలేనివి, సామాజిక బాధ్యత లో భాగంగా సహాయ ఫౌండేషన్ కు సహకరించాలి అన్నారు.ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ వెంకట ఫణి రామ్ కుమార్ వడాలి, సహాయ ఫౌండేషన్ న్యాయ విభాగం ఛైర్మన్ లంకిశెట్టి బాలాజీ, సహాయ అధ్యక్షులు.ఎం డి ఉస్మాన్ బాషా, రోటరీ క్లబ్ సెక్రటరీ అనుపమ, కాల్ ఫర్ బ్లడ్ నిర్వాహకులు వెంకన్న బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి హరిబాబు అన్నారు. నారయ్యఅప్పారావుపేట గ్రామంలో ఉషా రామ కళాశాల ఆధ్వర్యంలో గత ఏడు రోజులు గా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ క్యాంపు ముగింపు సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు 52 మందికి నోట్ బుక్స్, స్టేషనరీ వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హరిబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్ నాగరాజు, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు, ఉపాధ్యాయులు జై దుర్గా, కేవీ నాగబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెదతుమ్మిడిలో 'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలం పెదతుమ్మడి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు

జాతీయ ఇన్స్పైర్ అవార్డుకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం కేంద్రీ య విద్యాలయ విద్యార్థి బట్టా రాహుల్కు జాతీయ ఇన్స్పైర్ అవార్డు ఎంపిక కావడం అభినందనీయం అని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మాహ్మద్ ఆసీఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. విద్యాలయ లో గురువారం విజేత రాహుల్ ని అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొక్క పెరిగే నేల తేమ ను బట్టి దానికి నీరు సరఫరా అయ్యేలా రాహుల్ సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేసారన్నారు. దీని వలన తక్కువ నీరు వాడుకొని నీటి వధాను అరికట్ట వచ్చాన్నారు. నీటిని పొదుపు చేసుకొనే ఈ పరికరాన్ని తయారుచేసినందుకు రాహుల్ కు జాతీయ ఇన్ స్పైర్ అవార్డు రావడం విద్యాలయ కే గర్వకారణం అన్నారు.

ఎన్ఆర్ఐ వికాస్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎన్నారై వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన పరుచూరి తరుణ్ సాయి తేజ తయారుచేసిన లో కాస్ట్ ఇన్వేటర్ పర్ పూర్ పీపుల్ అనే సైన్స్ ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వం ఇన్స్పైర్ అవార్డ్స్ 2022-2023 అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే వెంకటేష్ తెలిపారు. గురువారం పాఠశాల వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి ఎగ్జిబిషన్లో పాల్గొనట్లు తెలిపారు. ఈ అవార్డుకు పదివేల రూపాయల నగదు బహుమతిని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా డీఈవో తెహరా సుల్తానా చేతుల మీదుగా అవార్డుతో పాటు ఇన్స్పైర్ మానక్ అవా ర్డును తమ విద్యార్థి తరుణ్సాయితేజకు అందజేశారన్నారు.

లక్ష్య స్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-కోడూరు : ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో కోడూరులోని లక్ష్య స్కూల్కి చెందిన కడవకొల్లు దీవెన తయారు చేసిన అగ్ని నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు అందరి మన్ననలు పొంది ఈ నెల 18వ తారీఖు నుండి జరగబోయె రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు ఎంపిక అయ్యింది. ఈ ప్రదర్శనలో అగ్ని నుంచి విద్యుత్ యెల తయారు చేయవచ్చో చక్కగా వివ రిస్తూ తన ప్రాజెక్టు ప్రదర్శనతో భళా అనిపించిన కడవకొల్లు దీవెనను డిఇఓ తాహెరా సుల్తానా అభినం దించి సర్టిఫికెట్, విన్నర్ షీల్డును బహుకరించారు.

మచిలీపట్నం కేంద్రీయ విద్యాలయం విద్యార్థి

అవనిగడ్డ ఎన్ఆర్ఐ వికాస్ విద్యార్థి

కోడూరులోని లక్ష్యకు చెందిన విద్యార్థిని

కాలుష్యాన్ని తరిమేద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

ఇబ్రహీంపట్నంలో బూడిద కాలుష్యంపై ఉద్యమ సమర శంఖారావం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని ముత్తవరపు వెంకటేశ్వరరావు కల్యాణ మండపంలో గురువారం ఎన్టీటీపీఎస్ కాలుష్య నియంత్రణ పోరాట సమితి పేరుతో సమావేశం జరిగింది. ఇందులో ఇబ్రహీంపట్నంలోని యువత బూడిద కాలుష్యంపై ఉద్యమ సమర శంఖారావం పూరించారు. ఈ సమావేశానికి కాలుష్య ప్రభావిత గ్రామాల నుంచి ప్రజలు, మేధావులు, న్యాయవాదులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండలం వ్యాప్తంగా లక్ష మందితో సంతకాల సేకరణ, ప్రతి గ్రామంలో నిరసనలు, మానవహారాలు, ఐదు వేల మొక్కలు నాటే కార్యక్రమం, విటిపియస్ గేటు వద్ద ధర్నా కార్యక్రమం, పట్టణ బంద్, మంత్రులకు వినతిపత్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎన్టీటీపీఎస్, ఏపీ జెన్ కో యాజమాన్యాలు దిగివచ్చి కాలుష్యాన్ని నియంత్రించే వరకు ఉద్యమిస్తామని వక్తలు పునరుద్ఘాటించారు. కాలుష్య ప్రభావిత గ్రామాలపై ఎన్టీటీపీఎస్ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇచ్చిన ఏ హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. కాలుష్యం ధాటికి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నా, ప్రాణాలు పోతున్నా మెడికల్ క్యాంపులు నిర్వహించడం లేదన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకున్న గ్రామాల్లో పర్యావరణాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యంపై ప్రజా ఉద్యమానికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్‌టిటిపి ఎస్ పాత గేట్ ఎదురుగా విద్యార్థులు మానవ హారం చేసి, మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి యమ్ మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సోమేశ్వరరావు, జనసేన నాయకులు చెరుకుమల్లి సురేష్‌కుమార్ పాల్గొన్నారు. విటిపియస్ నుండి వెలువడే కాలుష్యం వల్ల శ్వాస కోశ వ్యాధుల బారిన ఏ విధంగా పడుతున్నారో స్మార్ట్ అకాడమీ విద్యార్థులు తమ ప్రయోగం ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ అకాడమీ నిర్వాహకులు రెహ్మత్ అలీ పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు

యువత ఆందోళన

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉదయభాను, ఢిల్లీరావు

గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 31వ వార్డు విష్ణుప్రియ నగర్‌లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన 150 అడుగుల జాతీయ జెండాను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం ఉదయం పది గంటలకు ఆవిష్కరించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, ఆర్డీవో సాయిబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద జాతీయ జెండా జగ్గయ్యపేట పట్టణంలో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎకరంన్నర స్థలంలో 150 అడుగుల జాతీయ జెండా, పార్కు, చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జగ్గయ్యపేట సుందరీకరణలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకటరామయ్య, నంబూరి రవి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శుక్రవారం దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతున్న సందర్భంగా పశ్చిమ ఆటో సిటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం వివిధ ఆటో స్టాండ్‌లలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. కరీముల్లా, జాయింట్ సెక్రెటరీ కె. కృష్ణ పాల్గొని నేటి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని జనసేన పశ్చిమ ఇన్‌చార్జ్ పోతిన వెంకట మహేష్ తెలిపారు. ఇంటింటికి రాబోయే మన జనసేన, టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా 35వ డివిజన్‌లో జనసేన డివిజన్ అధ్యక్షులు నారాయణపుస్వామి ప్రదీప్ రాజ్ ,డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పూర్ణానంద పేట ఆంజనేయ స్వామి గుడి తదితర ప్రాంతాలలో గురువారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రాజ్, నాని, దాము, బుడ్డి, భాస్కర్, ప్రసాద్, సుమన్ నాయక్, నాని తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమం, విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకముల పంపిణీ కార్యక్రమం న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్, శీతల్ జైన్, నరపత్ సింగ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులతో పలకల మీద అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు. వివిధ తరగతులు చదివే విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు అందించారు.

వాహన బీమాపై డ్రైవర్లకు అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం శ్రీమిత్ర ట్రక్ అండ్ బస్ ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్ ఆటోనగర్‌లో మోటార్ వాహన బీమా గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఇన్సూరెన్స్ సర్వేయర్ డి.బ్రహ్మయ్య మోటార్ వాహన భీమా వలన కలిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ ఎం.రవికుమార్, శ్రీ మిత్ర ట్రక్ అండ్ బస్ సర్వీస్ సెంటర్ యజమానులు ఎం.రామారావు, ఎం.శ్రీనివాసరావు, జిఎం ఎ.కళ్యాణ్ పాల్గొన్నారు. **నందిగామ:** వాహనాలు నడిపే వారికి ఇన్సురెన్స్ తప్పనిసరి అని నందిగామ ఆర్‌టిఒ ఎం.పద్మావతి పేర్కొన్నారు. గురువారం నందిగామ ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ వాహనం కొనుగోలు చేసేటప్పుడు ఇన్సూరెన్స్ తప్పనిసరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఇన్సురెన్స్ నుంచి నరసింహారావు, మోటార్ వాహన తనిఖీ అధికారి ఎంవిఎస్ రాజు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో అవగాహనా సదస్సులో పాల్గొన్న డ్రైవర్లు

ఎల్‌బిఆర్‌సిఇకి ఉత్తమ శిక్షణా విద్యాలయ అవార్డు

ప్రజాశక్తి-మైలవరం

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు ఉత్తమ శిక్షణ విద్యాలయ అవార్డు లభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంజనీరింగ్, ఐటీ స్కిల్ వర్క్‌షాప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కళాశాలలకు ప్రోత్సాహక అవార్డులు ప్రదానం చేశారన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో సాంకేతిక నైపుణ్య శిక్షణ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరు కళాశాలలకు ఉత్తమ విద్యాలయాల అవార్డులను ఏపీ చైర్మన్ కె హేమచంద్రారెడ్డి అందజేశారని తెలిపారు. అవార్డు రావటానికి కారకులైన ఉపాధ్యాయులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె హరినాథ్‌రెడ్డి, తదితరులు అభినందించారు.

విజేతలకు నగదు పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు నియోజకవర్గ స్థాయిలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా తిరువూరు అ య్యప్ప స్వామి దేవాలయం పక్కన గల గ్రౌండ్‌లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ తుదిపోరులో పోలీస్ అండ్ జుడిషియల్ జట్టు విజయకేతనం ఎగురవేసింది. తిరువూరు శాంతి నగర్ జట్టుతో హోరాహోరీగా తలపడగా జుడిషియల్ జట్టు విజయం సాధించింది. గెలుపొందిన పోలీసు జట్టుకు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ట్రోఫీని సుజనా ఫౌండేషన్ తరఫున గుత్తా సుబ్రహ్మణ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, సీనియర్ అడ్వకేట్ కంచర్ల ముత్యప్రసాద్, నక్కా విష్ణు, ఫౌండేషన్ ఆర్గనైజర్ వీరమాచినేని కిరణ్ పాల్గొన్నారు.



కృష్ణాజలాలను సరఫరా చేయాలి

ఖాళీ బిందెలతో గిరిజన మహిళల నిరసన

ప్రజాశక్తి-ఎ.కొండూరు: గిరిజన తండాల్లో నిలిచిపోయిన కృష్ణాజలాలను వెంటనే సరఫరా చేయాలని కోరుతూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణారావుపాలెం పంచాయతీ శివారు దీప్లానగర్, మాన్సింగ్ తండాలలో గిరిజన మహిళలు బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆనందరావు మాట్లాడుతూ గతంలో సిపిఎం, గిరిజన సంఘం పోరాటంతో మండలంలో కృష్ణా జలాలు ట్యాంకుల ద్వారా గిరిజన గ్రామాలకు అందించారని చెప్పారు. గత 20 రోజులుగా నీరు సరఫరా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కృష్ణాజలాల సరఫరాను వెంటనే పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేని పక్షంలో మండలంలోని అన్ని తండాలు, గ్రామాల నుంచి ప్రజలను సమీకరించి జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్‌నాయక్, రైతు సంఘం నాయకులు అమ్మిరెడ్డి, గిరిజన నాయకులు బాలాజీ నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజలాలు సరఫరా చేయాలని సత్యాగ్రహ యాత్ర

ఎ.కొండూరు మండలానికి గత 20 రోజులుగా నిలిచిపోయిన కృష్ణా జలాలను సరఫరా చేయాలని కోరుతూ గురువారం ఎ.కొండూరు అడ్డరోడ్డు నుండి విజయవాడలోని కలెక్టరేట్‌కు టిడిపి నాయకులు గిరిజన మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో విజయవాడ-భద్రాచలం రహదారిపై నీటి సత్యాగ్రహ పాదయాత్రను నిర్వహించారు. కృష్ణారావుపాలెం పంచాయతీ పరిధిలోని దీప్లా నగర్‌కు వచ్చే సరికే యాత్ర వచ్చే సరికి కృష్ణాజలాలతో ఉన్న ట్యాంకర్లు అక్కడికి రావడంతో పాదయాత్రను నిలిపివేశారు. ఈ సందర్భంగా అమరావతి జేఏసీ కన్వీనర్ కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులకు కనీసం తాగు నీటిని కూడా సరఫరా చేయలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న తిరువూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆలవాల రమేష్ రెడ్డి, పీక్ల నాయక్, భీమానాయక్, మోర్ల తిరుపతిరావు, బెజవాడ శంకర్, పిన్నమనేని శ్రీనివాసరావు, యలినేని చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

సత్యాగ్రహ యాత్రలో శ్రీనివాసరావు

రైతులపై దమనకాండ దుర్మార్గం

- నేటి గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలి
- ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు
- పలుచోట్ల బంద్ కరపత్రాలు పంపిణీ

గన్నవరంలో మాట్లాడుతున్న హరిబాబు

ప్రజాశక్తి-గన్నవరం : ఢిల్లీ రైతులపై కేంద్ర ప్రభుత్వం దమనకాండ ఆపాలనీ 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు పిలుపునిచ్చారు. గురువారం గన్నవరంలోని సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతుల ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రస్తుతం సరిహద్దుల్లో రైతాంగం ఆందోళన చేయడానికి సిద్ధపడుతుంటే, శత్రుదేశం మీద దాడి చేయడానికి సిద్ధమవుతున్నట్లు పోలీసుల్ని, సైన్యాన్ని ప్రయోగించడం దారుణం అన్నారు. అలాగే రైతాంగం పై తియర్ గ్యాస్ రైతుల చెవులలోకి కొత్త రసాయనాలు ప్రయోగించి జీవిత ఇక్కడి లేకుండా చేయడానికి ప్రయత్ని స్తుందని, ఇట్లాంటి దుర్మార్గమైన వైఖరిని కేంద్ర ప్రభుత్వం విడనాడాలన్నారు. ఒకవైపు స్వామినాథన్ పై ఎంతో ప్రేమ ఉన్నట్టు భారతరత్న ఇచ్చారనీ మరోవైపు స్వామినాథన్ ఇచ్చినటువంటి సిఫార్సు అమలు చేయకుండా అటకెక్కిం చారని చెప్పారు. ఆయన సిఫార్సుల్లో ప్రధానమైనటువంటి కనీస మద్దతు ధరకి కల్పించాలని, కేరళ తరహా రుణమాఫీ కౌలు రైతులందరికీ, సన్న చిన్న కారు రైతులందరికీ అమలు చేయాలని కౌలు రైతు సంఘాలు కోరుతున్నాయన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ కార్మిక చట్టాల్ని నాలుగు కోడ్ లుగా మార్చి ఫ్యాక్టరీ యజమానులకు ఉపయోగపడే విధంగా కార్మికులకు నష్టం చేసేట్టుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు సూరగాని సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** మోడీ ప్రభుత్వ కార్మిక - కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగే నిరసనలలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సి ఐ టి యు,జిల్లా కోశాధికారి బి సుబ్రమణ్యం పేర్కొన్నారు. సమ్మె జయప్రదం చేయలని కోరుతూ గురువారం స్థానిక కోనేరు సెంటర్ ముఠా కార్మికుల వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయ్యిందని అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** జాతీయస్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా ఆదేశాలతో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు శుక్రవారం జరిగే గ్రామీణ భారత్ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని సాగునీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ గోపాల కష్ణారావు పిలుపు నిచ్చారు. గురువారం బాపులపాడు రంగన్నగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ ఆవరణలో స్థానిక రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులైన గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి, ఎం.పీ.టీ.సీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎం.పీ.సీ.ఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావులకు గ్రామీణ బంద్ కరపత్రాలను అందజేసి గ్రామీణ భారత్ బంద్ కు సహకరించాలని ఆళ్ళ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్.ఆర్.బి.ఎం మార్గదర్శక సూత్రాలకు లోబడి అధికంగా రుణాలు తీసుకురావాలనే దురాలోచనతో ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలనే ఆలోచన చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్, స్థానిక రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు కాట్రు పాపారావు, కసుకుర్తి వేణుబాబు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** దేశవ్యాప్త రైతు, కార్మిక సంఘాల గ్రామీణ ప్రదర్శన, నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ప్రభుత్వరంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేటుపరం చేయకుండా ఆపాలని, వ్యవసాయ కార్మికుల ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని, కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని, దేశంలో రైతులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని శుక్రవారం జరిగే రైతు కార్మిక సంఘాలు నిరసన జయప్రదం చేయాలని ఆయన కోరారు.**ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కొత్త మున్సిపల్ ఆఫీస్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిని జయప్రదం చేయాలన్నారు. ఏఐటిసి నాయకులు సత్యనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ నాయకుడు ఆర్ కొండ, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు.



హనుమాన్‌జంక్షన్‌లో...

మచిలీపట్నంలో...

గుడివాడలో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

టిటిడిసి సమైక్య భవనాలకు శంకుస్థాపన

భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ రాజాబాబు, బి.రాజశేఖర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో మహిళా సాధికారత లక్ష్యంగా స్వయం సహాయక మహిళ సంఘాలు పటిష్టవంతంగా పనిచేస్తున్నాయని రాష్ట్ర పంచా యతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో రు.5 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రం (టిటిడిసి) జిల్లా సమాఖ్య భవనాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2000 సంవత్సరంలో ఏర్పాటైన మహిళా స్వయం సహాయక సంఘాలు దినదిన ప్రవర్ధమానమై సంస్థాగతంగా బలోపేతం అయ్యాయని అన్నారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తోట మునెమ్మ, డి ఆర్ ఓ కే. చంద్రశేఖరరావు, డిఆర్డిఏ పిడి పిఎస్‌ఆర్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఇ విజయ కుమారి, జెడ్పి సి ఈ ఓ జ్యోతి బసు,తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పూడికతీత

ప్రజాశక్తి-పమిడిముక్కల : జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వంమని కృష్ణాపురం వైఎస్‌ఆర్ పార్టీ నాయకులు వీరంకి చిరంజీవి అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని చెప్పకోడు డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల కోసం వాటి పరిష్కారాల కోసం రైతు భరోసా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రైతుల పొలాలకు నీరు సక్రమంగా పారేలా డ్రైనేజీల్లో చెత్తాచెదారం అడ్డురాకుండా ఉండేందుకు ఈ పనులు చేపడుతున్నామని ఆయన అన్నారు. కష్ణాపురం గంగానం గుడి కాలువ నుంచి మేడూరు కాలు వరకు ఈ పనులు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్ , కష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బస్సులమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా రథోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సాయంత్రం స్వామివారి రథోత్సవం వేలాది మంది భక్తుల మధ్య కోలాహలంగా సాగింది. స్వామి వారి రథం ఊరేగింపు ముందు విచిత్ర వేషదారులు శక్తి రూపాలతో స్వామివారి రథోత్సవానికి కొత్త అనుభూతిని తీసుకొచ్చారు. వీరి వెనక పొడగరి గట్టయ్యలు చింపాంజీ వేషధారులు చిన్నారులకు కనువిందు చేశారు. మోపిదేవి దేవస్థానం ప్రధాన రహదారి నుంచి రావివారిపాలెం వరకు స్వామివారి రథోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు పర్యవేక్షణలో ఉత్సవాలు జరిగాయి.

కెయులో ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో నూత నంగా జాయిన్ అయిన విద్యార్థులకు సీని యర్ విద్యార్థులు గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి. వి. బ్రాహ్మాచారి మాట్లాడుతూ యూనివర్సిటీలో నున్న విభాగాలలో రసాయన శాస్త్ర విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉంద న్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం వలన విద్యార్థుల మధ్య స్నేహ భావం పెరుగుతుందన్నారు. అంతేగాక సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా వుండాలన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వై. కె. సుందర కష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. అంతేగాక రసాయన శాస్త్ర విభాగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన పరిశోధనశాలలు ఉన్నాయని వాటిని విద్యార్థులు వినియోగించుకుని పరిశోధనలలో భాగస్వామ్యులు అవ్వాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ వేడుకలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. రామశేఖర రెడ్డి, రసాయన శాస్త్ర అధ్యాపకులు పుష్ప లత, రవి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

18న కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 18వ తేదీన అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో కృష్ణ ఉమ్మడి జిల్లాల పురుషుల కబడ్డీ, బాలబాలికల సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించ నున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి రవి తెలిపారు. గురువారం ఆయన పాఠశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ ఎంపికలో పాల్గొనే పురుషులు 85 కేజీల లోపు, సబ్ జూనియర్ బాలబాలికలు 55 కేజీలలోపు ఉండాలని తెలిపారు. సెలక్షన్లో పాల్గొనే సబ్ జూనియర్స్ మార్చి 19 2008 సంవత్సరం తరువాత పుట్టిన వారై ఉండాలని తెలిపారు. సెలక్షన్ కు వచ్చే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో రావాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 97040 63555 నెంబర్‌ను సంప్రదిం చాలన్నారు.

విజయవంతంగా 5కె, 10కె రన్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి 10కె, 5కె రన్ విజయవంతంగా ముగిశాయి. గురువారం ఉదయం 7 గంటలకు గుడివాడ ఆటోనగర్ సమీప నుండి పురుషుల 10కె పరుగు 7.30 నిమిషాలకు అంగలూరు సమీపం నుండి మహిళల 5కె పరుగు ప్రారంభమై గుడ్లవల్లేరు రైల్వే స్టేషన్ సమీపంలో గల సాయిబాబా మందిరం దగ్గర ముగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్, రజతోత్సవ వేడుకల కన్వీనర్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది ఔత్సాహికులు 19 జిల్లాల నుండి పాల్గొన్నారని, ఇందులో 8 సంవత్సరాల వయస్సు నుండి 74 సంవత్సరాల వయస్సుల వారు ఉన్నట్లు కన్వీనర్ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరు పల్లి సత్యనారాయణ రావు జెండా ఊపడం ద్వారా రన్ ప్రారంభించినట్లు తెలిపారు. గుడివాడ రూరల్ సిఐ కె ఏసు బాబు, గుడ్లవల్లేరు ఎస్.ఐ జి సత్యనారాయణ, పోలీస్ యంత్రాంగం ఆద్యంతం రన్ కు, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా పర్యవేక్షించినట్లు కన్వీనర్ తెలిపారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన పురుషుల, మహిళల విజేతలకు రూ1,17,000 నగదు పారితోషికాన్ని, రజతోత్సవ పతకాలను, ధవీకరణ పత్రాలను సీఐ కె ఏసు బాబు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీస్, కష్ణా జిల్లా డైరెక్టర్ ఝాన్సీరాణి చేతుల మీదుగా అందజేశారు. 10కె రన్ విభాగములో మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ స్థానాలను కె.పైడప్పుడు, విజయవాడ, ఎం.హరీష్, విజయనగరం, టి.బ్రహ్మారెడ్డి , విజయవాడ, ఎం.సత్య , విశాఖపట్నం, కె.నవరాజ్ , కడప, 5కె రన్ విభాగములో మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఐదవ స్థానాలను ఎల్.మేరీ గ్రేస్ ,విశాఖపట్నం, బి.కరుణ శ్రీ , విశాఖపట్నం, పి.చక్ర అనూష, గుడివాడ, బి.అర్చన, భీమవరం, పి.మేరీ జోత్స్న, గొడవర్రు లు కైవసం చేసుకున్నారు. మరికొంత మందికి ప్రత్యేక నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో సెక్రటరీ, కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, గవర్నింగ్ బాడీ సభ్యులు వెంకట కిరణ్ వల్లూరుపల్లి, ముసునూరి శ్రీరామ్, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి. రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

బిఎస్ఎన్ఎల్‌ను బలోపేతం చేయాలి

- పెన్షనర్ల సంఘం జాతీయ నేత అశోక్‌బాబు డిమాండ్
- ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మాధవరావు, రమేష్‌బాబు ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బిఎస్ఎన్ఎల్‌కు అవసరమైన 4 జి, 5 జి అందించాలని, బిఎస్ఎన్ఎల్‌కు రావాల్సిన బకాయిలు చెల్లించాలని, అవసరమైన సామగ్రి ఇవ్వడం ద్వారా దానిని బలపేతం చేయాలని బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పి.అశోక్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గవర్నర్ పేట ఎంబి విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో గురువారం బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం ఏఐబిడిపీఏ జిల్లా మహాసభ జరిగింది. ఈ మహాసభలో అశోక్‌బాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ప్రభుత్వ రంగం ప్రైవేటీకరణ జరుగుతోందని, లీజుకు ఇస్తున్నారని విమర్శించారు. దీనివలన ప్రజలపై భారం పడుతుందన్నారు. ప్రజా సంక్షేమం దెబ్బతింటుందన్నారు. కార్మికులకు నష్టం చేసేట్లు లేబర్ కోడ్‌లను తెచ్చారని చెప్పారు. గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు మద్దతునిచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం పెరుగుతున్నాయన్నారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అణిచివేతలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పెన్షన్ సంస్కరణలు కూడా ప్రభుత్వ విధా నాల్లో భాగమేనని పేర్కొ న్నారు. కనీస పెన్షన్ అమలు చేయా లని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థ ల్లో సేవలం దించి ఉద్యోగ విరమణ చేసిన వారిని ప్రభు త్వాలు ఆదుకోవడంలేదన్నారు. ఈ మహాసభకు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్.మాధవరావు అధ్యక్షత వహించారు. ఎపి సర్కిల్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్‌సి బోస్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎంవి.సుధాకర్, బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల యూనియన్ నాయకులు రమేష్ బాబు, రామారావు, ప్రజా సంఘాల నాయకులు ఎస్.కష్ణ, బాలాజీ, వి.వి.రవికుమార్ పాల్గొన్నారు. కె.ప్రభాకరరావు పాల్గొని ప్రసంగించారు. మహాసభ సందర్భంగా 75 సంవత్సరాలు నిండిన 40 మంది సీనియర్ సభ్యులను మహాసభలో సన్మానించారు. జిల్లా నలుమూలల నుండి 400 వందల మంది హాజరయ్యారు. వచ్చే రెండేళ్లకుగాను నూనత కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఆర్.మాధవరావు, ఎల్.రమేష్ బాబు, కోశాధికారిగా ఎన్.ఎస్. సాయిబాబు ఎన్నికయ్యారు.

చిత్రకళా పోటీలకు విశేష స్పందన

18న విజేతలకు బహుమతి ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కళ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో... సామాజిక బాధ్యత కలిగిన సంస్థలుగా ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతు ఆక్రందన – మిచౌంగ్ తుపాను" అనే అంశంపై చిత్రకారులకు నిర్వహించిన చిత్ర కళా పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి విశేష స్పందన లభించింది. దీంతోపాటు ఆకట్టుకునే చిత్రాలు వచ్చాయి. ఈ పోటీల్లో గెలుపొందిన వారి వివరాలిలా ఉన్నాయి. ప్రథమ బహుమతి (రూ.5 వేల నగదు అవార్డు) వినుకొండకు చెందిన వజ్రగిరి జస్టిస్, ద్వితీయ బహుమతి (3 వేల నగదు అవార్డు), మండపేటకు చెందిన ఎన్.ఆర్.కుమార్, తతీయ బహుమతి (2 వేల నగదు అవార్డు), మైలవరంనకు చెందిన షేక్ నదియా, ప్రోత్సాహక బహుమతులు (1000 నగదు అవార్డు) విజయవాడకు చెందిన పి.ధనుష్య, మండపేటకు చెందిన ఎన్.ప్రసాద్, ఏలూరుకు చెందిన పి.రేణుకేశ్వర్ గెలుచుకున్నారు. విజేతలకు ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు నగరంలోని రాఘవయ్య పార్క్ ఎదురుగా గల బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లను అందజేస్తారు. అందరి చిత్రాలను ప్రదర్శిస్తారు. ఈ చిత్రకళా ప్రదర్శనను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వాతావరణ శాస్త్ర నిపుణులు డా.ఎస్.బి.ఎస్.నరసింహారావు లాంఛనంగా ప్రారంభిస్తారు. జాషువా సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఎ.సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగే సభలో ప్రముఖ న్యాయవాది విష్ణుబొట్ల లక్ష్మీనారాయణ, ఎంపి రైతు సంఘం నాయకులు ఎం.సూర్యనారాయణ, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ జనరల్ సెక్రటరీ స్ఫూర్తి శ్రీనివాస్, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబులు అతిథులుగా పాల్గొంటారు.

సమ్మె, బంద్‌పై ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ : కార్మిక, రైతు సంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ 17వ డివిజన్ రాణి గారితోటలోని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యాలయం వద్ద గురువారం ప్రచారం నిర్వహించారు. తమ్మిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. సిఐటియు విజయవాడ తూర్పు సిటీ అధ్యక్షులు వి.బి.రాజు, నాయకులు పి.వరప్రసాద్, అప్పలనాయుడు, కందుకూరి వెంకటేశ్వరరావు, మోహన్ రావు, కె.ఆదం, ఈశ్వరరావు, జి గురవయ్య, బాబు, డి.రాజు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎసిపిగా జనార్ధన్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా 4వ ట్రాఫిక్ ఎసిపిగా ఎం.జనార్ధన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ కాంతి రాణా టాటాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎం.జనార్ధన్ చీఫ్ ఆఫీసు, కంట్రోల్ రూమ్‌లో డిఎస్‌పిగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో ఇక్కడ నియమితులయ్యారు.

IN THE COURT OF THE HON'BLE 3rd ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA

O.S.No.766/2019

Between:
Chintala Prasad ... Plaintiff
AND
Bhishoka Chakravarthi
... Defendant

To,
Bhishoka Chakravarthi
S/o. Uttam Chakravarthi, C/o.
Bhishoka Sankar, D.No.43-106-8,
Nandamuri Nagar, Vijayawada-15.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు మీ యొక్క హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ అందు కొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు పై కోర్టు వారి ఎదుట ది.28-03-2024న ఉదయం గం.10.30 ని.లకు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

వాయిదా తేది: 28-03-2024

బి. అశోక్ కుమార్, న్యాయవాది
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-15
సెల్: 9440711998

మొదటిపేజీ తరువాయి

ప్రజా సంక్షేమ వారధులు

మోహన్ రెడ్డి గురువారం గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో వాలంటీర్లకు అభినందన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విజయవాడలోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ, జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె.అనురాధ తదితరులతో కలిసి ఆయన వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్ర పురస్కారాలను ప్రదానం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లాకు సంబంధించి మొత్తం 10,150 మంది వాలంటీర్లు పురస్కారాలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరిలో 9,982 మంది సేవా మిత్ర, 133 మంది సేవారత్న, 35 మంది సేవా వజ్ర పురస్కారాలకు ఎంపికైనట్లు వివరించారు. సేవా వజ్ర పురస్కారం కింద రూ.45 వేలు, సేవా రత్న పురస్కారం కింద రూ.30 వేలు, సేవా మిత్ర పురస్కారం కింద రూ.15 వేల నగదు బహుమతులను అందించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు సర్టిఫికెట్, శాలువా, బ్యాడ్జి, మెడల్‌లతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. శుక్రవారం నుంచి 10 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో పండగ వాతావరణంలో సత్కార కార్యక్రమం జరగనుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి దార్శనికతతో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా గొప్ప ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. కులం, మతం, రాజకీయాలు వంటి వాటికి అతీతంగా కేవలం అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాల ఫలాలు సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు అందుతున్నాయన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని 50 లేదా 100 కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అవినీతికి తావులేకుండా నిస్వార్థంగా సేవలందిస్తున్నారన్నారు. వీరి సేవలకు గుర్తింపుగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను రాష్ట్ర ప్రభుత్వం ఏటా ప్రదానం చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరింత బాగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఎన్‌టిఆర్ జిల్లాలో మొత్తం 10,150 మందికి పురస్కారాలు

సచ్ఛీలత, ప్రజలకు అందుబాటు, పనితీరులో ప్రగతి, కుటుంబాల సంతప్తిస్థాయి, యాప్‌ల వినియోగం, నవరత్నాల అమల్లో భాగస్వామ్యం, ప్రజలకు అన్ని విధాల సహాయసహకారాలు అందించడం తదితర అంశాల ఆధారంగా ప్రభుత్వం వాలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేసినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వీడాలి

కార్మికుల సమ్మె సమయంలో ప్రభుత్వం పలు హామీలను ఇచ్చిందన్నారు. ఈనేపథ్యంలోనే కార్మికులు సమ్మెను విరమించారని తెలిపారు. అయితే సమ్మె విరమించి 17 రోజులైనా ప్రభుత్వం ఈ హామీలపై ఇంకా జిఒ విడుదల చేయలేదని విమర్శించారు. సమ్మె కాలపు వేతనాలను, జనవరి వేతనాలను ఇంతవరకు చెల్లించలేదన్నారు. ఆదివారం పూర్తిస్థాయి సెలవులను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆదివారం కూడా పనులు చేయాలన్న ఆఫీసు సర్క్యులర్ సమాచారాన్ని కార్మికుల ముందు పెట్టి వారితో పనులు చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. కార్మికులకు అనేక సెలవు దినాలు అమలు చేయలేదని, స్వచ్ఛభారత్ పేరుతో సెలవులు ఇవ్వకుండా వారితో పనులు చేయించిన సందర్భాలున్నాయని గుర్తుచేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్, సీనియారిటీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 చొప్పున వేతనాలు చెల్లించాలని, వెహికల్ డిపో మెకానిక్‌లను, పార్క్ కార్మికులను పారిశుధ్య విభాగంలో కలపాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కార్మికుల ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, చెప్పులు, నూనె తదితరాలను ఇవ్వడంలేదన్నారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఆదివారం పూర్తిస్థాయి సెలవు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నగర నాయకులు టి.ప్రవీణ్, ఎస్.జ్యోతిబసుతోపాటు టి.తిరుపతమ్మ, జె.విజయలక్ష్మి, ఎం.బుజ్జమ, కష్ణవేణి, టి. చిన్నా, దుర్గ, సేలం దాస్, జి.మహేష్, బతుల బ్రమయ, సాంబులు పాల్గొన్నారు.

నేడు బంద్, సమ్మెకు సన్నద్ధం

తెలుపనున్నారు. ఎన్టీఆర్ జిల్లా పారిశ్రామిక వాడల్లో దాదాపు 75 శాతం మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరికి కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు. కనీస వేతనాలు చెల్లించడం లేదు. ఆయిల్, గ్యాస్ సెక్టార్లలో కూడా కార్మికులకు చట్టాలను అమలు చేయడం లేదు. కనీస వేతనాలు చెల్లించడం లేదు. భారీ వాహనాల డ్రైవర్లకు రూ.34వేలు, క్లీనర్లకు రూ. 26వేల కనీస వేతనం కింద చెల్లించాలని డిమాండ్ చేయనున్నారు. 2019 తర్వాత వేతనాలు సవరించ లేదు. కనీస వేతనాలను నిర్ణయించకుండా కేంద్రం తాత్సారం చేస్తోంది. కనీస వేతనాలు నిర్ణయించాలని డిమాండ్ చేయనున్నారు. హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి వంటి ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా నిరసనలు తెలపనున్నారు. ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేయనున్నారు. అన్ని శాఖల్లో కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని, ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయడంతో పాటు దీనిని పట్టణాలకు కూడా విస్తరింప చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పని దినాలను పెంచడం, రోజువారి కూలి రూ.600 చెల్లించాలనే డిమాండ్లపై మరోసారి నిరసన గళం విప్పనున్నారు. అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశ పెట్టాలని, ఆహార వస్తువులపై జిఎస్‌టి ఉపసంహరించాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని నిరసనలు చేపట్టనున్నారు. గ్రామీణ భారత్ బంద్, పారిశ్రామిక సమ్మెపై ఇప్పటికే కార్మిక, రైతు సంఘాల కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు.

సంపూర్ణ మద్దతు : సిపిఎం

చట్టాలను సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని, మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాన్ని పెంచుతోందని విమర్శించారు. మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈస్థితిలో ప్రజలపై భాగాలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ సంస్థలను, రైతాంగాన్ని కాపాడుకునేందుకు, పౌర హక్కులను, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు చేపట్టిన కార్మిక సమ్మె, గ్రామీణ బంద్‌లకు సంఘీభావం తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగంపై బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతాంగ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభ ఎన్నికల తర్వాతే టిడిపి గూటికి

మొత్తం మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వైసిపి నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బిజెపి నుంచి సిఎం రమేష్, టిడిపి నుంచి కనకమేడల రవీంద్ర కుమార్ రాజ్యసభ ఎంపిలుగా ఉన్నారు. వీరి పదవీ కాలం ఏప్రిల్ 2తో ముగియనుంది. ఫిబ్రవరి 8న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 15 వరకు నామినేషన్‌ల దాఖలకు గడువు విధించారు. ఫిబ్రవరి 16న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 20 చివరి రోజు. ఈనెల 27న పోలింగ్ జరుగుతుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటన ఉంటాయి.

పేరు మార్పు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కవుతరం గ్రామం డోర్ నెంబర్ 4-94-A కు చెందిన పడమట సుబ్రహ్మణ్యం భార్య అయినా **పడమట రోజా** అను నా పేరు వివాహానికి ముందు **జంపాని రోజా** గా స్కూల్ రికార్డ్స్ లో నమోదయి ఉన్నది. రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలో కూడా **జంపాని రోజా** గానే నా పేరు నమోదయి ఉన్నది. వివాహం తర్వాత నా పేరు **పడమట రోజా** గా మారినది. ఈ మార్పును గమనించ మనవి.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్. జిల్లా, పటమట గ్రామం, డోర్. నెం. 68-2-26ఎ, రు విజయవాడ కాపురస్తులు నూతలపాటి సాంబశివరావు గారి భార్య నూతలపాటి కృష్ణకుమారిగారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా నా క్లయింటునకు పూర్తి హక్కులు గల నున్న సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, నెం.2835/2015 రుగా రిజష్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు సదరు దస్తావేజునకు ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.14768/2014 రు గల దస్తావేజులను ఫోటోస్టాట్ తీయించుటకు ది. 24.01.2024 వ తారీఖున వారి యింటివద్ద నుండి బదయలుదేరి టూ వీలర్ బండి మీద పటమట హైస్కూల్ రోడ్డు వద్దకు రాగ మార్గమధ్యలో సదరు ఒరిజినల్ దస్తావేజు గల కవరు పడిపోయినది. సదరు దస్తావేజుల యొక్క కవరు పడిపోయినది అని గ్రహించి ఆ పరిసర ప్రాంతాలలో ఎంత వెతికినను సదరు ఒరిజినల్ దస్తావేజు కవరు కనబడలేదు. సదరు ఒరిజినల్ దస్తావేజు గల కవరు ఎవరికైనను దొరికిన యెడల నా క్లయింటునకు గాని యీ క్రింది చిరునామా కు గాని తెలియపరచిన యెడల తగిన బహుమతి యివ్వబడును. అట్లు కాకుండా ఎవరైనా దుర్వినియోగ పరచిన యెడల వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

విజయవాడ
తేది :05.02.2024

ఇట్లు
వై. బాలకృష్ణ, బి.యస్.సి. యల్.యల్.బి
న్యాయవాది
పటమట రిజిస్ట్రారు ఆఫీసు వద్ద, కళానగర్,
విజయవాడ-10, ఫోన్ : 9347284499

నేటి నుంచి రజతోత్సవ వేడుకలు

- శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్

మాట్లాడుతున్న శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ 25 వసంతాలు నింపుకున్న సందర్భంగా ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్,రజతోత్సవ వేడుకల కన్వీనర్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఈ నెల 16వ తేదీన జరిగే ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి. సతీష్ రెడ్డి , విశిష్ఠ అతిధి గా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పూర్వ ఐ.టి. సలహాదారులు, సి. ఎం. డి. వ్యవస్థాపకులు డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి , రెండవ రోజైన 17వ తేదీన అలుమినీ డే పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమచంద్ర రెడ్డి , గౌరవ అతిథిగా జే.ఎన్.టి. యూ.కె. కాకినాడ ఉపకులపతి డాక్టర్ జి.వి.ఆర్. ప్రసాద రాజు హాజరవుతాన్నారు. 18వ తేదీన జరిగే రజతోత్సవ ముగింపు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేయనున్నట్లు కన్వీనర్ తెలిపారు. వివిధ విద్యా విషయక అంశాలపై 16వ తేదీన రెండు, 17వ తేదీన ఒకటి పేనల్ డిస్కషన్స్ (ముఖాముఖీ చర్చలు) నిర్వహిస్తునట్లు, సంస్కృతిని ప్రతిబింబించేలా పలు సాహిత్య సంగీత నాట్య కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 16వ తేదీన సాహిత్యాంశముగా శ్రీ వద్దిపర్తి పద్మాకర్ చే అష్టావధానం, నత్య విభాగములో పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మజా రెడ్డి, బందంచే కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. 17వ తేదీ ఉదయం డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు (వి.వి.ఆర్.ఎస్.ఆర్.) స్మారక రజతోత్సవ ఎండోమెంట్ ప్రసంగం చేస్తారని కన్వీనర్ తెలిపారు. అదే రోజు సాయంత్రం సినీ సంగీత దర్శకులు అనూప్ రూబెన్ అండ్ బందం చే మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నామన్నారు. అంతే కాకుండా 16, 17 తేదీలలో టెక్ ఎక్సో పేరిట సాంకేతిక విలువలతో కూడిన నూతన ఆవిష్కరణల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి రవీంద్రబాబు, డైరెక్టర్ జీవీఎస్ఎన్ఆర్వి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కోదండ రామారావు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మామిడికోళ్ల, లంక దొడ్డి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురు వారం నిర్వహిం చారు. రాము ఇంటిం టికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి,మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్ రావు , గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సాయిన పుష్పావతి, తూము పద్మజ, తోట చిన్నారి, బుల్లా త్యాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని శివప్రసాద్, జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న వర్ల కుమార్‌రాజా

సంక్షేమ బోర్డు నిధులు విడుదల చేయాలని నిరసన

నిరసన చేస్తున్న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సంక్షేమ బోర్డు నిధులను వెంటనే విడుదల చేయాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని అన్నారు. గురువారం స్థానిక నీలామహల్ సెంటర్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిల్డింగ్ వర్కర్స్ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుండి తమకు రావలసిన నిధులను నిలిపివేయడం జరిగిందన్నారు. కార్మికులు తమకు రావలసిన సంక్షేమ పూర్తి నిధులను వెంటనే రిలీజ్ చేయాలని, ఈనెల 16వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. సమ్మె అనంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యల మీద ఆర్డీవోకి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కమిటీ సభ్యులు మూడెడ్ల నారాయణ, గుడివాడ భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు సీతారామయ్య, నాయకులు మండల సత్యనారాయణ, ప్లంబర్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు కుర్ర మరియదాసు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధితులకు సహాయం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలోని నాగన్నగూడెంలో ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో పూర్తిగా ఇళ్ళు దగ్ధమైన నిమ్మగడ్డ మరియమ్మకు అలాగే కాటూరు గ్రామంలో ఈపూరు బుజ్జి కి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధం అవ్వడంతో ఆకుటుంబాలకు రక్ష ఫౌండేషన్ చైర్ పెర్సన్ పడమట స్నిగ్ధ నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్ర మంలో 1వార్డు కౌన్సిలర్ గుంజ సుధాకర్ పాల్గొన్నారు.

వంటసామాగ్రి అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : పంచాయతీ పరిధిలోని ఊసమట్ల గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో గహాలు దగ్ధమైన బాధితులు పొనుగు మాటి వీర రాఘవులు, పొనుగు మాటి ఏడుకొండలు కుటుంబాలకు లలితా దేవి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ అయిన ముమ్మారెడ్డి కష్ణారావు బాధిత కుటుంబాలకు వంటసామాగ్రి దుప్పట్లు చీరలు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వారిని పరామర్శించి గహోపకరణాలను అందజేశారు. అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీ బొప్పన భాను, పులిగడ్డ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల ఉదయ్, వార్డు సభ్యులు అడపా ప్రభాకర్, కమిలి సాయి, భార్గవ పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో మార్చి 18 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల్లో ఆత్మస్థై ర్యాన్ని నింపి వారిని మానసికంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులకు ఆదేశించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీఆర్ఎస్, మున్సిపల్, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్, ఎయిడెడ్ పాఠశాలల్లో గణనీయమైన ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధిక ఉత్తీర్ణత శాతం సాధించేందుకు తీసుకోవలసిన చర్యలను వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క పాఠశాలలో గత సంవత్సర ఉత్తీర్ణత శాతానికి మించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు అధికారులు, ఉపాధ్యా యులు సమిష్టిగా కషి చేయాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయం నాటికి విద్యార్థులకు నిత్యం ఆయా సబ్జెక్టుల్లో పరీక్షలను నిర్వహిస్తూ వారిలో ఉన్న భయాన్ని పోగొట్టా లన్నారు. అదేవిధంగా చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వ హించి అన్ని విషయాలు అర్థం అయ్యేలా ఓర్పుతో వివరించి ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయాలన్నారు.

ఖర్చు వివరాలను సిద్ధం చేయాలి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రానున్న పార్లమెంటు, శాసనసభ ఎన్నికల సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల నివేదికలు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ప్రకారం పకడ్బందీగా సిద్ధం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖరరావు శిక్షణార్థులకు సూచించారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ స్పందన సమావేశం మందిరంలో ఎన్నికల వ్యయ సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు, నిబంధనల పుస్తకాలను బాగా చదువుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత నోడల్ అధికారులను సంప్రదించాలన్నారు. ఒక్కో పార్లమెంటు నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థి 95 లక్షల రూపాయలకు వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందని, అలాగే శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయుటకు అనుమతి ఉందన్నారు. అంతకుమించి ఖర్చు చేస్తే ఆయా అభ్యర్థులు అర్హత కోల్పోతారన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వింజనం పాడు గ్రామంలో పామర్రు టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా నాయకత్వాన్ని బలపరుస్తూ 20 కుటుంబాలు వైయ స్సార్ నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి కుమార్ రాజా కండువాలను కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చల్సాని రమేష్ చౌదరి ,జాస్తి రామచంద్ర రావు, సూరపనేని రమణబాబు, తెలుగు యువత తెలుగు మహిళలు అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అప్పికట్ల, జువ్వనపూడి, చిన్న పారుపూడిలలో పల్లె బాట కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుమార్‌రాజా మాట్లాడుతూ తెలుగుదేశం జనసేన కూటమి అధికారంలోకి రావడం తద్యమన్నారు. తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

నోడల్ అధికారుల నియామకం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : భారత పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణకు సంబంధించి వివిధ రకాలైన ఐటీ యాప్స్ నిర్వహణకు నోడల్ అధికారులను నియ మిస్తూ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలలో డబ్బు, మద్యం, ప్రలోభాలు నియంత్రణకు ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ నిర్వహణకు అదనపు పోలీస్ సూపర్డెంట్ (అడ్మిన్) జి. వెంకటేశ్వరరావు, ఓటర్ల జాబితాల నిర్వహణకు సంబంధించి రిజిస్ట్రేషన్, జాబితాల ముద్రణ సంబంధించి యాప్ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర రావు, అభ్యర్థుల నామినేషన్లు అఫిడవిట్లు, స్క్రూటీని, ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాలు తదితర అంశాలపై యాప్ ల నిర్వహణకు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు షేక్, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదుల పరిష్కారానికి యాప్ నిర్వహణకు వయోజన విద్య సహాయ సంచాలకులు ఎండి. హాజీ బెగ్, వికలాంగ ఓటర్ల సౌకర్యాల కల్పనకు యాప్ నిర్వహణకు వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. కామరాజు, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు అప్లోడింగ్, ట్రాన్స్మిషన్ కొరకు యాప్, సర్వీస్ ఓటర్ పోర్టల్ నిర్వహణకు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయ అధికారి కె.రాములునాయక్ నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

శిలాఫలకం వేశారు... విగ్రహం మరిచారు

ప్రజాశక్తి-పెడన : రాజకీయ నాయకుల అభిమానానికి రోజుకి రోజు శతి మించిపోతున్నాయి. ప్రజాధరణ, పత్రికలలో, టీవీలలో ప్రచారాల కోసం శిలాఫలకాలు వేస్తు న్నారు కానీ విగ్రహాలు నిర్మించడం మాత్రం పట్టించుకోవడం లేదని కార్యకర్తలు మండిపడుతున్నారు. ఫలితంగా నెలలు గడుస్తున్నా ఈ దిమ్మె మొండి గోడలుగా దర్శనమిస్తున్నాయి. సాక్షాత్తు రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం విశేషం. వివరాల్లోకెళితే పట్టణ శివారు జాతీయ రహదారిని అనుకుని ఉన్న పల్లోటి పబ్లిక్ స్కూల్ నుంచి 700 దూరంలో మీటర్ల దూరంలో జగనన్న కాలనీ నిర్మించారు. కాలనీలో దాదాపు 1200 మంది పైగా అర్హులైన నిరుపేదలకు నివేసిన స్థలాలు కేటాయించి ఇందులో త్వరితగతిన నిర్మాణాలు చేపట్టారు. అయితే ఈ కాలనీకి వెళ్లేదారిలో, అటు జాతీయ రహదారికి అనుకుని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నాయకులు సన్నహాలు చేశారు. గత ఏడాది జులైలో రాష్ట్ర మంత్రి జోగి రమేష్, మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ కాజా ఆధ్వర్యంలో శిలాఫలకని ఆవిష్కరిం చారు అయితే ఆవిష్క రించి ఏడు నెలలు కావస్తున్నా నేటికీ నిర్మించిన దిమ్మపై నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని నిర్మిం చలేదు. దీంతో శిలాఫలకం నిరుపయోగంగా మారింది.

ప్రజలపై భారాలు మోపేలా విఎంసి బడ్జెట్ ప్రతిపాదనలు

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్

మాట్లాడుతున్న కాశీనాథ్, సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ

పన్నుల రూపంలో ప్రజలపై భారాలు మోపేలా విఎంసి బడ్జెట్ ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విమర్శించారు. శనివారం ప్రవేశపెట్టనున్న విఎంసి నూతన బడ్జెట్ (2024-25) ప్రతిపాదనలపై స్థానిక శ్రీశ్రీ భవన్‌లో గురువారం ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసికాశీనాథ్ విలేకరులతో మాట్లాడారు. అంకెలు ఘనం అభివృద్ధి శూన్యం మాదిరిగా విఎంసి బడ్జెట్‌ను తయారు చేశారన్నారు. రెవెన్యూ రాబడి పేరుతో ఆస్తి పన్ను, చెత్త పన్నుల దగ్గర నుంచి పార్కింగ్ స్థలాల లీజుల వరకు రూ.125 కోట్లకు పైగా వివిధ రూపాల్లో నగర ప్రజలపై బడ్జెట్ రూపంలో భారాలు మోపడానికి అధికార వైసిపి సిద్ధమైందని విమర్శించారు. క్యాపిటల్ ఆదాయాలు పేరుతో అర్బన్ రిఫామ్స్ (పట్టణ సంస్కరణలు)ను అమలు చేస్తూ వివిధ రకాల సేవల ముసుగులో ప్రజలపై భారాలు మోపనున్నారని చెప్పారు. ప్రస్తుతం రూ.140 కోట్లు ఉన్న ఆస్తి పన్నును కాస్త రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.237 కోట్లకు పెంచేసి గృహ యజమానుల నుంచి పన్నుల రూపంలో రాబట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. చెత్త పన్ను ద్వారా రూ.18 కోట్లు రాబట్టాలని, ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా రూ.5.50 కోట్లు రాబట్టాలని బడ్జెట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అలాగే పార్కుల ఎంట్రెన్స్ ఫీజులు రూ.2.50 కోట్లు, స్విమ్మింగ్ పూల్ ఫీజులు, వాటర్ సప్లై ఫీజులు ఇలా పలు రూపాల్లో భారీ మొత్తంలో నగర ప్రజలపై భారాలు మోపనున్నారని చెప్పారు. క్యాపిటల్ ఆదాయాల పద్దుల్లో నిధులు రూ.100 కోట్లు ప్రభుత్వాల నుంచి వస్తాయని అంచనాగా చూపారని, అయితే ఈ నిధులు రాబట్టే పేరుతో సంస్కరణలు అమలు చేయనున్నారని తెలిపారు. పిఎంఆర్‌వై+టిడ్కో స్కీమ్ ద్వారా నగర ప్రజలకు నిర్మించిన గృహాల మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్‌లో ఒక్క పైసా కూడా కేటాయించలేదన్నారు. గడిచిన ఈ మూడేళ్ల విఎంసి పాలనలో అధికార వైసిపి ఎమ్మెల్యేలు, మేయర్ ఒక్క రూపాయి కూడా ప్రభుత్వాల నుంచి తీసుకొచ్చిన పరిస్థితి లేదని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ రూ.461 కోట్ల స్టామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్‌కు సంబంధించి నిధుల్లో రూ.282 కోట్లు నిధులు రాక మధ్యలోనే స్కీమ్ ఆగిపోయినా అధికార వైసిపి ప్రజాప్రతినిధులు నేటికీ పట్టించుకోకపోగా ఈ బడ్జెట్‌లో ఏ విధమైన ప్రణాళికలు లేవని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి నిధులు, రోడ్డు గ్రాంట్, ఆర్‌యుబి నిర్మాణాలు, ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ నిధులు, బుడమేరు ఆధునీకరణ నిధులు, ఎయిర్‌పోర్టు కారిడార్ నిధులు, అర్బన్‌హెల్త్ సెంటర్ల నిర్వహణ, కాలువల సుందరీకరణ తదితర పద్దులకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోగా, ఈ బడ్జెట్‌లో వాటిని తొలగించడం నగరాభివృద్ధి పట్ల వైసిపి చిత్తశుద్ధిని తెలియజేస్తున్నారు. సిపిఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు మాట్లాడుతూ నగరాభివృద్ధిని సూచించే వాస్తవాధారిత బడ్జెట్‌ను రూపొందించే విధంగా కౌన్సిల్‌లో తమ వంతుగా పోరాడతానని చెప్పారు. భారాలకు, విఎంసి ఆస్తుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, అభివృద్ధి దిశగా అధికార వైసిపిపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు.

మాట్లాడుతున్న సినీ నటుడు దీపక్‌సరోజ్

విజయవాడలో 'సిద్ధార్థ రాయ్' సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడలో సిద్దార్థ్ రాయ్ సినిమా చిత్రబృందం సందడి చేసింది. ఈ నెల 23న సినిమా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ లో భాగంగా బెంజ్ సర్కిల్ సమీపంలోని జెడి ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.. ఈ సందర్భంగా హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే విధంగా సినిమా ఉంటుందని హీరో తెలిపారు. యూత్ కు మెచ్చే విధంగా సినిమా ఉంటుందని చెప్పారు. దర్శకుడు యశస్వి సినిమాను అద్భుతంగా తీసారని తెలిపారు. తను అగ్ర హీరోల సరసన బాల నటుడిగా ఎన్నో చిత్రాలలో నటించానని అదే అనుభవంతో తన మొదటి చిత్రం సిద్ధార్థ రాయ్ లో హీరోగా నటించడం జరిగిందన్నారు. అర్జున్ రెడ్డి తరహాలో ఈ చిత్రం ఉండబోతుందని ఇప్పటికే విడుదలైన పాటలు టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. విజయవాడ నగరం నుంచి తమ చిత్రం ప్రమోషన్ ప్రారంభించామని దుర్గమ్మ ఆశీస్సులతో తమ చిత్రం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారని వారు ఎంతో చక్కగా నటించారని ఆ ఇద్దరి నటన సినిమాకు మూలాధారమన్నారు. తమ చిత్రంలో రొమాంటిక్ సన్నివేశాలు అధికంగానే ఉన్నాయని అయితే సన్నివేశానికి తగ్గట్టుగానే అవి వస్తాయని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని చూడవచ్చని హీరో తెలిపారు. అనంతరం హీరోయిన్స్ తన్వినేగి, కళ్యాణి మాట్లాడుతూ అర్జున్ రెడ్డి చిత్రానికి సంగీతం అందించిన రథన్ సిద్ధార్థ రాయ్ చిత్రానికి సంగీతం అందించారని ఈ చిత్రంలోని పాటలు మనసుకు హత్తుకునేలా ఉంటాయని తెలిపారు. ప్రతి సీన్ ఒక ఎమోషనల్ గా సాగుతుందని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని వీక్షించి తమను ఆదరించాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి. కామకోటినగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు విద్యాధరపురంలోని జోజినగర్, ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు, లేబర్ కాలనీ, కె.సి.పబ్లిక్ స్కూల్ రోడ్, టి.వి.కష్ణారావు వీధి, ఆర్.కె. పబ్లిక్ స్కూల్ రోడ్, మానవ మందిర్ రోడ్డు, నాగయ్య హోటల్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కోమల విలాస్ సెంటర్ పేరు మార్పు

ప్రజాశక్తి-వన్‌టౌన్: 53వ డివిజన్‌లోని కోమలవిలాస్ సెంటర్‌కు ప్రముఖ సిపిఐ నాయకులు, కార్మిక నాయకులు కొరగంజి శేఖరబాబు సెంటర్‌గా నామకరణ కార్యక్రమం 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీరావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, నరేంద్ర పాల్గొని మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గలోని కోమల విలాస్ సెంటర్‌కు కొరగంజి శేఖర్‌బాబు జ్ఞాపకార్థం కౌన్సిల్‌లో తీర్మానం చేసి ఆయన పేరును పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త షేక్ ఆసీఫ్, కొరగంజి దుర్గాబ, గురుమహంతు మహేష్, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, న్యాయవాది పిళ్లా రవి, శీరం వెంకట్రావు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో 'శారద' విద్యార్థుల ప్రతిభ

మహేష్

అస్మిత

రాహుల్ ధృవ

సంపత్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

జెఇఇ మెయిన్స్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక పర్సంటైల్‌ను సాధించారని విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌బాబు తెలిపారు. సంస్థ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించి సత్తా చాటారని తెలిపారు. వి.మహేష్, పి.అస్మిత (99 శాతం), కె.నాగ రాహుల్ ధృవ (98.15 శాతం), ఎ.సంపత్ (97.84 శాతం), ఎ.సంజయ్ చౌదరి (94.70 శాతం), కె.ఉజ్వల్ (94.57 శాతం) సాధించారని తెలిపారు.. తమ విద్యా సంస్థలకు చెందిన 650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా సుమారు 350 మందికి పైగా విద్యార్థులు మంచి పర్సంటైల్ సాధించారని తెలిపారు. అధ్యాపకులను, అలాగే ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల అడ్వైజర్ ఇ.యస్.ఆర్.కె. ప్రసాద్, జనరల్ మేనేజర్ జి.వి.రావు పాల్గొన్నారు.

కామా దేవరాజ్‌కు డాక్టరేట్ అభినందనీయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: సెంట్రల్ క్రిస్టియన్ యూనివర్సిటీ కామా దేవరాజ్‌కు డాక్టరేట్‌ను ప్రదానం చేయడం అభినందనీయమని టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ప్రశంసించారు. గురువారం చిట్టినగర్ సెంటర్లోని రమణ కార్యాలయంలో క్రిస్టియన్ సొసైటీకి చేస్తున్న సేవలకు గుర్తింపుగా కామా దేవరాజ్‌కు డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా కామాదేవరాజు ప్రజలకు సేవలందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గణపా రాము, ఎస్.కె.నాగూర్, ఎస్కే కాజా, సగురుపిళ్ల రమేష్ , పిళ్లా అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో ఆసిఫ్ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త షేక్ ఆసిఫ్ 37వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్పొరేటర్ మండేపూడి చటర్జీ ఆధ్వర్యంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులతో కలిసి చిట్టూరి కాంప్లెక్స్, మహంతి కాంప్లెక్స్, పులిపాటి వారి వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పడిగపాటి చైతన్య రెడ్డి, పుణ్యశీల, విశ్వబ్రాహ్మణ కార్పొరేటర్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్, ప్రముఖ న్యాయవాది పిళ్లా రవి, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి పాల్గొన్నారు.

దుర్గమ్మకు హారం బహూకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు చిలకలూరిపేటకు చెందిన నక్కా రమేష్ బాబు, కోటేశ్వరమ్మ శ్రీ అమ్మవారి అలంకారం నిమిత్తం 61.8 గ్రాముల బరువు గల బంగారు రాళ్ల హారాన్ని గురువారం ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్ కెవిఎస్ఆర్ కోటేశ్వరరావుని కలిసి అందజేశారు. ఆలయ అధికారులు దాతకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించగా అనంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

బాలల్లోనూ కేన్సర్ ఆందోళనకరం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: పసిపిల్లల్లో కేన్సర్ వ్యాధి కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. హక్షటల్ మురళీ ఫార్చ్యూన్‌లో రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ చైల్డ్‌హుడ్ కేన్సర్ డే అవగాహనా కార్యక్రమం గురువారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల్లో కేన్సర్‌పై మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉందన్నారు. పసిబిడ్డలకు ఎటువంటి అలవాట్లు లేకపోయినా వారు కేన్సర్ బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మందులు, అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నందున కేన్సర్‌ను చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. బాలల్లో కేన్సర్ లక్షణాలను గమనించడానికి స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ విజయవాడ యూనిట్ హెడ్ గుణశేఖర్ చౌదరి, పిడియాట్రిక్ హెమటో ఆంకాలజీ వైద్యురాలు వీణా అక్కినేని, నియోనటాలజీ వైద్యులు డాక్టర్ బి.ఎస్.సి.పి.రాజు, ఐసియు ఇన్‌చార్జ్ డాక్టర్ హేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో కేన్సర్ వ్యాధికి చికిత్స తీసుకుంటున్న 25 మంది బాలలకు చిత్రలేఖనం, పాటల పోటీలు, నృత్య పోటీలు నిర్వహించి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి

స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.

94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.